ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 నంద్యాల
జిల్లా వార్తలు
మంగళవారం 30 ఏప్రిల్ 2024




చంద్రబాబుకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతున్న మాండ్ర శివానందరెడ్డి, గిత్తా జయసూర్య


నందికొట్కూరులో చంద్రబాబు సభకు తరలివచ్చిన ప్రజలు

బుగ్గన దోచుకున్నది కక్కిస్తాం

- మంత్రి పదవిని అడ్డం పెట్టుకున్న మైనింగ్ మాఫియా
- బుగ్గనకు రాజకీయ సన్యాసం తప్పదు..
- నందికొట్కూరు రూపురేఖలు మారుస్తా
- సాగునీటి ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తా
- ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు
- డోన్, నందికొట్కూరుకు పోటెత్తిన ప్రజలు


డోన్‌లో అభ్యర్థులతో...


డోన్‌లో మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి
డోన్‌లో చంద్రబాబు కోసం...
యువకుల కోలాహలం
చంద్రబాబుకు మహిళల హారతులు


నందికొట్కూరు సభలో ప్రసంగిస్తున్న గిత్తా జయసూర్య


డోన్‌లో చంద్రబాబు సభకు జనసందోహం

డోన్, ఏప్రిల్ 29: ఆర్థిక మంత్రి పదవిని అడ్డం పెట్టుకుని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి భారీగా దోచేశాడని.. తిన్నదంతా కక్కిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థను బుగ్గన నాశనం చేశాడని ధ్వజమెత్తారు. సోమవారం ప్రజాగళం యాత్రలో భాగంగా డోన్, నందికొట్కూరులో జరిగిన భారీ బహిరంగ సభల్లో చంద్రబాబు మాట్లాడారు. ఆయా సభలకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ముందుగా డోన్ పట్టణంలోని పాతబస్టాండులో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో కలిసి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గనపై చంద్రబాబు నిప్పులు చెరిగారు. డోన్ నియోజకవర్గంలో వనరులన్నీ మంత్రి బుగ్గన పెద్ద ఎత్తున దోపిడీ చేశాడని ఆరోపించారు. మైనింగ్‌లను మింగేసి కోట్ల రూపాయలు అప్పనంగా సంపాదించాడని విమర్శించారు. మంత్రి బంధువు గజేంద్రరెడ్డి నియోజకవర్గంలో భారీగా దోపిడీ చేసి ప్రజల జేబులను గుల్ల చేశారన్నారు. క్రషర్లు, మైనింగ్ గనుల్లో సెటిల్‌మెంట్లతో మంత్రి అనుచరులు, బంధువులు ఇష్టారాజ్యంగా దందాలు చేశారని మండిపడ్డారు. మంత్రి బుగ్గన అనుచరులు కర్ణాటక మద్యాన్ని డోన్‌కు తీసుకువచ్చి అక్రమంగా సంపాదించాడన్నారు. బేతంచెర్లలో వాగులను కబ్జాలు చేశారని ఆరోపించారు. అవినీతితో బుగ్గన సంపాదించిన సొమ్మంతా టీడీపీ అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు. ఎన్నికల తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎక్కడికి వెళ్లిపోతాడో తెలుస్తుందన్నారు. కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి దెబ్బకు డోన్ నుంచి బుగ్గన పారిపోవడం ఖాయమని, రాజకీయ సన్యాసం తప్పదన్నారు. ఈ సభలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరును నందనవనం చేస్తా

నందికొట్కూరు, ఏప్రిల్ 29: జగన్మోహన్‌రెడ్డి గత రెండు రోజుల క్రితం ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నందికొట్కూరు పట్టణంలో నిర్వహించిన ప్రజాగళం సభ సందర్భంగా కొత్త బస్టాండ్ నుంచి పటేల్ సెంటర్ వరకు చంద్రబాబు నాయుడు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి సూపర్‌గా వెళ్లాయన్నారు. తెలుగుగంగ, గాలేరునగరి, ఎస్ఆర్‌బీసీ, కేసీ కాలువ, హెచ్ఎన్ఎస్ఎస్ లాంటి ప్రధాన కాలువలు రాయలసీమతో పాటు మద్రాసుకు నీరు ఇస్తున్నా నందికొట్కూరుకు సాగునీరు లేదన్నారు. సాగు నీటి ప్రాజెక్టులకు గేట్ వేగా ఉన్న నందికొట్కూరును నందనవనంగా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిద్దూరు, జూపాడు బంగ్లా ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తామన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించేందుకు అలగనూరు రిజర్వాయర్‌కు మరమ్మతులు చేపట్టి పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు పట్టణానికి తాగునీటిని అందిస్తామన్నారు. టీడీపీ హయాంలో ప్రారంభమైన జైన్ ఇరిగేషన్ కంపెనీకి నీటి సరఫరా చేసి తిరిగి ప్రారంభించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. బుడగజంగాలను ఎస్సీ జాబితాలో చేర్చుతామన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి గిత్తా జయసూర్యతో పాటు ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ సభలో టీడీపీ రాష్ట్ర నాయకుడు మాండ్ర శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




గులకరాయి డ్రామాగా సీఎం జగన్‌ను అనుకరిస్తూ నుదుటిపై బ్యాండేజ్ వేసుకున్న యువకులు


గూడూరు సైట్ క్యాంప్‌లో కోడుమూరు అబ్జర్వర్ రామలింగారెడ్డితో టీడీపీ నాయకులు గౌరు వెంకటరెడ్డి, బీటీ నాయుడు, ఆకెపోగు ప్రభాకర్, తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.1

పాఠకుని పూర్తి పేరు : ....
డోరు నెంబరు : .... వీధి పేరు : ....
గ్రామం/పట్టణం : .... మండలం : ....
జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

కర్నూలు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. ఆదోని				
2. ఆలూరు				
3. పత్తికొండ				
4. కోడుమూరు (ఎస్సీ)				
5. ఎమ్మిగనూరు				
6. కర్నూలు				
7. మంత్రాలయం				
8. ఆళ్ళగడ్డ				
9. బనగానపల్లె				
10. డోన్				
11. శ్రీశైలం				
12. నందికొట్కూరు (ఎస్సీ)				
13. నంద్యాల				
14. పాణ్యం				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయము : ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం : 1/1 & 1/2, ఇండస్ స్కూల్ దగ్గర, గుత్తి రోడ్డు, పందిపాడు గ్రామ పంచాయితీ, కల్లూరు (మం.), కర్నూలు -518002.

బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలపై ఉన్నతాధికారుల సూచన


సమీక్షలో పాల్గొన్న ఎన్నికల అధికారులు

నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. శ్రీనివాసులు, ఎన్నికల పరిశీలకులు దినేష్ కుమార్, పంకజ్‌కుమార్, హిమాన్షు శంకర్ త్రివేది ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడంపై నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, పార్లమెంట్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు, 16 కమిటీల నోడల్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో కలెక్టర్, ఎస్పీ, ఎన్నికల పరిశీలకుల బృందం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతంగా పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే6, 7తేదీలలో మరోసారి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అన్నారు. కౌటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

బ్యాంక్ అకౌంట్ ద్వారా పింఛన్ల పంపిణీ

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వున్న నేపథ్యంలో పింఛన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా పింఛన్ జమ అవుతుందని కలెక్టర్ కె. శ్రీనివాసులు సోమవారం తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పెన్షనర్లకు డోర్ టు డోర్ పంపిణీ చర్యలు చేపట్టామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, మంచానికే పరిమితమైనా వారు, అస్వస్థత, నడవలేక వీల్‌ఛైర్స్‌లో వున్న వారు, సైనిక సంక్షేమ పింఛను పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇస్తారని కలెక్టర్ తెలిపారు

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 29: జిల్లాలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. అనంతరం జిల్లాలోని పార్లమెంట్, నియోజకవర్గాల వారీగా ఎన్నికల బరిలో వున్న అభ్యర్థుల వివరాల జాబితాను ఎన్నికల అధికారులు వెల్లడించారు. నంద్యాల పార్లమెంట్‌కు 31 మంది అభ్యర్థులు, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 18 మంది అభ్యర్థులు, బనగానపల్లె నియోజకవర్గానికి 28 మంది, ఆళ్లగడ్డ నియోజకవర్గానికి 18మంది, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గానికి 18 మంది, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి 28 మంది, డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి 16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో వున్నట్లు అధికారులు తెలిపారు.

ఆ రోజుల్లో..


నచ్చిన వ్యక్తికి ఓటేసేవాళ్లం



నచ్చిన వ్యక్తికి ఓటు వేసేవాళ్లం. నా వయసు 95 ఏళ్లు. గతంలో జరిగిన అనేక ఎన్నికల్లో ఎప్పుడూ ఇలాంటి ప్రచార ఆర్భాటాలు లేవు. ప్రలోభాలు కూడా లేవు. ఎన్నికల్లో ఓటు వేయాలంటే గ్రామ పెద్దల మాట ప్రకారం ఓటు వేసేవాళ్లం. గ్రామానికి నాయకుడు వస్తే బారులుగా నిల్చొని చూసేవాళ్లం. కానీ ఇప్పుడు డబ్బులు పెట్టి జనాలను తీసుకెళ్తున్నారు. మా రోజుల్లో అభిమానంతో ఓటు వేసేవాళ్లం.

- గోపిశెట్టి పోలమ్మ, చాగలమర్రి

ఎప్పుడూ ఉండే తంతు



వెంకటయ్య: ఎన్నికలు వస్తేనే మన నాయకులకు పల్లెలు, పల్లె ప్రజలు గుర్తుకు వస్తుంటారు. ఎన్నికలయితే ఇంక ఏ సమస్యలు గుర్తుండవు.

రామయ్య : నాయకులవి నేతి బీరమాటలు

లక్ష్మమ్మ: ఔలే.. నేతి బీరకాయలో నెయ్యి ఉండదు. రాజకీయ నాయకుల చెప్పే మాటల్లో నీతి ఉండదు. ఎన్నికలప్పుడు వస్తారు, చేతులు పట్టుకొని ఓట్లు అడుక్కుంటారు.

వెంకటయ్య : మన ఊరు టీకొట్టులో అంటున్నారంట. ఒక రోజు పోయి జై కొడితే 300 రూపాయలు ఇస్తున్నారంటరా.

రామయ్య : ఎండలు మండుతున్నాయి. ఎవరూ పోవడం లేదులే. అందుకే కూలీ రూ. 300 ఇస్తున్నారంట.

లక్ష్మమ్మ: ఐదేళ్లకోసారి వస్తారు. ఏ సమస్యా పరిష్కరించరు. పల్లెల్లో మద్యం మాత్రం ఎప్పుడైనా దొరుకుతుంది. బిందె నీటి కోసం ఎన్ని కష్టాలు పడాలో.

రామయ్య : అందుకేరా. ఓటు అమ్ముకోవద్దు. అభివృద్ధి చేసేవారికి ఓటు వేస్తే సమస్య తీరుతుంది.

లచ్చక్క : మొగోళ్లు సారాకు, నోటుకు ఓటు అమ్ముకుంటారు. ఇంక ఏ సమస్య పరిష్కారమవుతుంది? ఆ నాయకులు అట్లా. ఊళ్లలో మగవాళ్లు ఇట్లా.

- రుద్రవరం

ఎవరైనా.. పిలిస్తే చాలు

చాగలమర్రి, ఏప్రిల్ 29: ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉంటున్న అభ్యర్థులు, నాయకులను ఎవరు ఏ కార్యక్రమానికి పిలిచిన వెళ్లాల్సిందే. వారి ప్రచారానికి ఈ కార్యక్రమాలు బ్రేక్‌లు వేస్తున్నాయి. అసలే ఎన్నికల సమయం. తమ పార్టీ వారు కాకపోయిన సరే ఎవరైనా ఏదైనా కార్యక్రమానికి ఆహ్వానిస్తే వెళ్లి కాసేపు గడుపుతున్నారు. వెళ్లకుంటే ఓట్లు వేయరనే భయం వారిని వెంటాడుతోంది. దీనితో ప్రచారాన్ని పక్కన పెట్టడం లేదు. కానీ వెళ్లిన చోటే సొంత పని కూడా చేసుకుంటున్నారు. కార్యక్రమాలకు ఆహ్వానం లేకున్నా అభ్యర్థులు వెళ్లి ఆశీర్వచనం ఇవ్వడంతో పాటు ప్రచారం కూడా చేసుకోవచ్చు.

సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చు రూ.30 వేలు



ఆళ్లగడ్డ, ఏప్రిల్ 29: 1962 నుంచి 1990 వరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు రూ.30 వేలు మాత్రమేనని ఆళ్లగడ్డ అసెంబ్లీ మొట్ట మొదటి ఎమ్మెల్యే దివంగత సీపీ తిమ్మారెడ్డి పెద్ద కుమారుడు సీపీ రామకృష్ణారెడ్డి చెప్పారు. అప్పటి ఎన్నికల్లో ప్రచారానికి జీపుల్లో వెళ్లే వాళ్లం. అంతేగాకుండా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగే వాళ్లం కాదు. గ్రామాల్లో ఉండే పెద్ద మనుషుల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే వాళ్లం. ఆ గ్రామ పెద్ద మనుషులు ప్రజలతో మాట్లాడుకొని ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులకు ఓట్లు వేయించే వాళ్లు. అయితే ఇందుకు ప్రతిఫలంగా అభ్యర్థులు గ్రామంలోని వివిధ సామాజిక వర్గాలకు అవసరమయ్యే వాటిని, దేవాలయాల నిర్మాణాలకు డబ్బులు ఇచ్చే వాళ్లు. ఆ సమయంలో గ్రామాల్లో పెద్ద మనుషులకు ప్రజలు గౌరవం ఇస్తూ వారు చెప్పిన బాటలో నడిచే వాళ్లు. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా టీఎన్ శేషన్‌ను నియమించిన తరువాత ఎన్నికల ప్రచారంలో చాలా మార్పులు జరిగాయి.

చిన్న వయస్సులోనే మంత్రి పదవి



ఆళ్లగడ్డ, ఏప్రిల్ 29: భూమా అఖిల ప్రియ చిన్న వయస్సులోనే మంత్రి పదవి చేపట్టారు. ఆళ్లగడ్డ అసెంబ్లీకి 2015లో జరిగిన ఉప ఎన్నికలో ఆమె వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తరువాత టీడీపీలో చేరి టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్ర తెలుగు భాషా, పర్యాటక శాఖ మంత్రిగా పని చేశారు. చిన్న వయస్సులోనే మంత్రి పదవి చేపట్టిన మొట్టమొదటి మహిళగా చరిత్రకెక్కారు. అప్పుడు ఆమె వయస్సు 32 సంవత్సరాలు. ఇది ఇలా ఉండగా ఆళ్లగడ్డ అసెంబ్లీకి ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికలు జరిగాయి. 1983లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలిచిన ఎస్వీ సుబ్బారెడ్డి విద్యుత్ శాఖ మంత్రిగా (నాదెండ్ల భాస్కరరావు మంత్రి వర్గంలో) నెల రోజులు మాత్రమే పని చేశారు.

కాంగ్రెస్‌కు హస్తం గుర్తు ఎప్పుడు వచ్చిందంటే..



శిరివెళ్ల, ఏప్రిల్ 29: దేశంలో ఇప్పటి వరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటూ వచ్చాయి. పోటీ చేసిన రాజకీయ పార్టీల గుర్తుల్లో సైతం మార్పులొచ్చాయి. 1952లో తొలిసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు కాడెద్దు. ఈ గుర్తుతోనే దేశంలోని పలు లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది. ఆ తర్వాత పార్టీ చీలిపోయి కాంగ్రెస్(ఇందిరా)గా ఏర్పడింది. అప్పుడు ఆ పార్టీకి ఆవు, దూడ గుర్తు కేటాయించారు. ఇదే గుర్తుతో 1971 ఎన్నికల్లో పోటీ చేశారు. ఆ తర్వాత చీలిపోయిన కాంగ్రెస్ విలీనమై భారత జాతీయ కాంగ్రెస్ పేరుతో ఏర్పడింది. అప్పుడు హస్తం గుర్తును కేటాయించారు. 1977 నుంచి హస్తం గుర్తుతో కాంగ్రెస్ ఎన్నికల బరిలో నిలుస్తోంది.

పీడీఎఫ్‌కు మొదట హస్తం గుర్తు :

1952 సార్వత్రిక ఎన్నికల సమయంలో కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం ఉండడంతో పీడీఎఫ్ పేరుతో బరిలో నిలిచారు. వీరికి స్వతంత్ర అభ్యర్థికి కేటాయించే హస్తం గుర్తును కేటాయించారు. ఆ తర్వాత సీపీఐకి కంకి, కొడవలి, సీపీఎంకు సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తులను కేటాయించారు. ఇవే గుర్తులతో ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తున్నారు.

ఈవీఎంలలో తొలి ప్రాధాన్యత



శిరివెళ్ల, ఏప్రిల్ 29 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల అభ్యర్థులకు తొలుత ప్రాధాన్యం ఇస్తారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు వారి పత్రాల్లో కొంత మంది మొదట తమ పేరు, ఇంటి పేరు నమోదు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిని అవలంబిస్తుంటారు. అందుకే నామినేషన్లతో పాటు ఈవీఎంలో అభ్యర్థి పేరు ఎలా ఉండాలని కోరుకుంటారో ప్రత్యేకంగా రాసి ఇవ్వాలని అధికారులు సూచిస్తారు. దాని ఆధారంగా ఈవీఎంలో సదరు అభ్యర్థికి చోటు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటారు. అభ్యర్థుల ప్రాధాన్యత క్రమాన్ని నిర్ధారించేందుకు మొదట జాతీయ పార్టీల అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తారు. వారు ఇచ్చిన పేర్లలో మొదటి అక్షరాలను పరిశీలించి తెలుగు వర్ణమాలలోని అక్షరాలు, గుణింతాల ఆధారంగా వరుసక్రమాన్ని నిర్ధారిస్తారు. జాతీయ పార్టీల అభ్యర్థులను గుర్తించి వారికి వరుస నంబరు కేటాయించిన తర్వాత గుర్తింపు పొందిన రాష్ట్ర పార్టీల అభ్యర్థులను నమోదు చేస్తారు. ఒకటి కన్నా ఎక్కువ రాష్ట్ర పార్టీల అభ్యర్థులు ఉంటే వారు ఇచ్చిన పేర్ల వివరాల ఆధారంగా తెలుగు వర్ణమాలను అనుసరించి ఈవీఎంలో చోటు కేటాయిస్తారు.




పోరాటాల గడ్డపై ఎగిరిన ఎర్ర జెండా

- 1952లో నంది కొట్కూరు నియోజకవర్గం ఏర్పాటు
- మొదటి ఎమ్మెల్యేగా చంద్ర పుల్లారెడ్డి

నందికొట్కూరు, ఏప్రిల్ 29

ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొట్టమొదట ఎర్ర జెండా ఎగిరింది నందికొట్కూరు నియోజకవర్గంలోనే. మద్రాసు అసెంబ్లీలో నందికొట్కూరు నియోజకవర్గం ఏర్పాడ్డాక ప్రప్రథమంగా ఎర్రజెండా ఎగిరింది. అణగారిన కులాలపై పెత్తందారుల పోకడలను ధిక్కరించిన చంద్ర పుల్లారెడ్డి 1952లో ఎమ్మెల్యేగా సీపీఐ తరపున ఎన్నికయ్యారు. తొలితరం సీపీఐ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావుల శిష్యుడిగా చంద్ర పుల్లారెడ్డి తన సామాజిక ఉద్యమ జీవితానికి బాటలు వేసుకున్నారు. మద్రాసు అసెంబ్లీ నుంచి 1952లో నందికొట్కూరు ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు. ఒకే ఒక్కసారి సీపీఐ జెండా నందికొట్కూరులో ఎగురవేశారు.



- సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబంలో 1917 జనవరి 19న వెలుగోడులో చంద్ర పుల్లారెడ్డి జన్మించారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టిన సీపీ ఐదో తరగతి వరకు వెలుగోడులో, ఆపైన మెట్రిక్యులేషన్, ఇంటర్మీడియట్ విద్యను కర్నూలు ఉస్మానియా కాలేజీలో పూర్తి చేశారు. ఇంజనీరింగ్ విద్య కోసం మద్రాసు గిండి ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు.

● నందికొట్కూరు అభివృద్ధికి కృషి:

1952లో నందికొట్కూరు ఎమ్మెల్యేగా ఎన్నికైన చంద్ర పుల్లారెడ్డి తొలినాళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. తంగడంచ చెరువును సాగు చేసి స్టేట్ ఫారంగా చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు ఇలా నియోజకవర్గ అభివృద్ధికి తొలి అడుగులు వేశారు. 1952-1955 వరకు మూడేళ్లపాటు ఆయన ఎమ్మెల్యేగా విధులు నిర్వహించారు.



● ఉద్యమ జీవితం



మద్రాసులో ఇంజనీరింగ్ చదువుతూ ఉండగా నాటి బ్రిటీష్ పాలకులు జవహర్ లాల్ నెహ్రూను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులతో కలిసి ధర్నా చేశారు. దీంతో కాలేజీ యాజమాన్యం ధర్నాకు ముఖ్య కారకులైన చంద్రపుల్లారెడ్డి, రాచమల్లు రామచంద్రారెడ్డిలను క్షమాపణ చెప్పాలని కోరగా వారు నిరాకరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ వారిరువురిని కాలేజీ నుంచి బహిష్కరించారు. నాటి మద్రాస్ కమ్యూనిస్టు నాయకుడు కుమారమంగళం లాంటి వారి ప్రసంగాల వల్ల కమ్యూనిస్టు భావజాలం సీపీలో బలంగా ఉండేవి. 1937 మే 1వ తేదీన నాటి ఉమ్మడి రాష్ట్రంలో గుంటూరు జిల్లా కొత్తపట్నంలో 15 రోజులపాటు జరిగిన రాజకీయ పాఠశాలలో వెలుగోడు గ్రామం నుంచి ఔత్సాహిక యువకులతో పాటు చంద్రపుల్లారెడ్డి కూడా పాల్గొన్నారు. ఆ రాజకీయ పాఠశాలకు పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు వంటి ప్రముఖులు ఉపాన్యాసకులుగా ఉండేవారు. 1941 నాటికి పూర్తి స్థాయి కమ్యూనిస్టుగా మారి కర్నూలు జిల్లా కమిటీ సభ్యుడిగా ఉన్నారు. 1946లో కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1949 మధ్యకాలంలో అరెస్టయి 1951లో విడుదలయ్యారు. 1952లో మద్రాస్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థిగా ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేసి తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి, భూస్వామి అయిన మద్దూరు సుబ్బారెడ్డిపై 11,907 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎమ్మెల్యేగా మద్రాసు అసెంబ్లీలో రాయలసీమ వెనకబాటుతనాన్ని ప్రశ్నిస్తూ సీపీ చేసే ప్రసంగాలను చూస్తూ 'రాయలసీమ తరుపున పోరాడడానికి గట్టివాడే దొరికాడే' అని ముఖ్యమంత్రి రాజగోపాలచారి అనే వారట. 1953లో రాష్ట్ర విభజన తరువాత 1955లో పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ 1962లో జరిగిన ఉప ఎన్నికల్లో మిద్దూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అది మొదలు సీపీ తన చివరి శ్వాస వరకు ఎన్నడూ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనింది లేదు. 1946-51 మధ్యకాలంలో సాగిన తెలంగాణ ప్రజా సాయుధ పోరాటంలో పలుమార్లు అరెస్టయి జైలు పాలయ్యారు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీలో మొదలైన సైద్ధాంతిక విభేదాల్లో పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెళ్ల నాగిరెడ్డిలతో కలిసి సీపీఎం వైపుకు వచ్చారు. 1975లో సీపీఐ(ఎం.ఎల్) కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. 1970లో అంటరానితనం తీవ్రంగా ఉన్న ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో దళితుల పక్షాన అగ్రవర్ణ భూస్వాములతో రాజీలేని పోరాటం చేశారు. 1979లో స్థానంలో కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ అయ్యారు. 1980లో ప్రత్యేక మహాసభలో కేంద్రకమిటీ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. కార్మిక సంఘాల సమావేశాలకు హాజరై తిరిగి వస్తూ రైలులోనే కలకత్తాలో 1984 నవంబరు9న తీవ్ర గుండెపోటుతో మరణించారు.

● రచనలు:

1964లో కమ్యూనిస్టు పార్టీ చీలిక సందర్భంలో పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో మార్క్సిస్టు పార్టీలో చేరారు. ఇండో- చైనా యుద్ధ సమయంలో చైనాకు అనుకూలంగా మాట్లాడారని నాటి ప్రభుత్వం ఆయనను నిర్బంధించింది. తర్వాత బెంగాల్లో చారుమజుందార్ ప్రభావంతో సాయుధ పోరాటం వైపు మళ్లారు. ఆయన రాసిన 'వీర తెలంగాణ విప్లవ పోరాటాలు- పర్యవసానాలు' కార్యకర్తలను ఎంతో చైతన్యపరచింది. వీటితో మరిన్ని రచనలు ఆయన చేశారు.

- 'మానికొండ సుబ్బారావుతో కలిసి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం-దాని పరిణామం'
- వీఆర్ బొమ్మారెడ్డితో కలిసి 'మావో సూక్తులు' అనువాదం
- మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం-దాని గుణపాఠాలు.
- ఎన్నికల సంఘటనలు గుణపాఠాలు
- సీపీఐ, సీపీఎం, ఏపీసీసీసీ ఆర్‌లలో ఉన్నప్పుడు జనశక్తిలో సీపీఐ(ఎం.ఎల్)లో తన పార్టీ పత్రిక విమోచన లోనూ అనేక సిద్ధాంత వ్యాసాలు రాశారు.
- సిద్ధాంత వ్యాసాలు ఏడు సంపుటాలుగా వెలువడ్డాయి.

'హస్త'వాసి

1972లో కాంగ్రెస్ నలుగురు ఎమ్మెల్యేలు ఏకగ్రీవం



బీవీ సుబ్బారెడ్డి



ఏరాసు అయ్యపురెడ్డి



మద్దూరు సుబ్బారెడ్డి



దామోదరం మునిస్వామి

నంద్యాల టౌన్, ఏప్రిల్ 29 : జిల్లా రాజకీయాల్లో 1972లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ రికార్డు నెలకొల్పింది. ఆ ఎన్నికల్లో జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకంగా నలుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందికొట్కూరు నియోజకవర్గం నుంచి మద్దూరు సుబ్బారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రత్యర్థుల పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పాణ్యం నియోజకవర్గం నుంచి ఏరాసు అయ్యపురెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవగా ఇక్కడ కూడా పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోవెలకుంట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యేగా, కాంగ్రెస్ అభ్యర్థిగా బీవీ సుబ్బారెడ్డి పోటీ చేశారు. ప్రత్యర్థులుగా ఎవరూ నిలబడక పోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (1962లో బీవీ సుబ్బారెడ్డి కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు). కోడుమూరు ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గం నుంచి 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన దామోదరం మునిస్వామికి ప్రత్యర్థులుగా ఎవరూ నిలబడకపోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జిల్లాలో ఆ ఎన్నికల్లో ఏకంగా నలుగురు నాయకులు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఏకగ్రీవంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన రికార్డు రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

పోలింగ్ ఏజెంట్లే కీలకం

చాగలమర్రి, ఏప్రిల్ 29: ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో అభ్యర్థుల తరపున పరిశీలనకు కూర్చునే ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకం. అభ్యర్థులు నెలల తరబడి నిర్వహించిన ప్రచారం ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పడిన కష్టానికి ఇచ్చేది పోలింగ్ కేంద్రమే అటువంటి కేంద్రంలో పోలింగ్ సక్రమంగా జరుగుతుందా లేదా అన్నది గమనించడం, భోగస్ ఓట్లు పడకుండా ఓటు వేయడానికి వచ్చిన వారిని నిశితంగా పరిశీలించడం ఏజెంట్ల పని, గుర్తింపు పొందిన రిజిస్టర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల తరఫున ప్రాధాన్యత క్రమంలో ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో కూర్చుంటారు. పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి కదలిక ఏజెంట్ నిశితంగా పరిశీలించారు. ఏ మాత్రం అనుమానం వచ్చిన ఏజెంట్ తన అభ్యంతరాన్ని పీవో అధికారికి ఫిర్యాదు చేయవచ్చు. ఎంతో కీలకమైన ఈ ఏజెంట్‌గా అభ్యర్థులు తమకు ఎంతో నమ్మకమైన వారిని కూర్చొబెడతారు. ఏజెంట్ ఏమాత్రం తప్పు చేసిన ఆ పార్టీ అభ్యర్థికి నష్టమే.

లెక్క తేలింది

- పోటీలో 121 మంది అభ్యర్థులు
- అత్యధికంగా కర్నూలు నుంచి 25 మంది బరిలో
- కర్నూలు ఎంపీగా సై అంటున్న 19 మంది
- ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసిన 12 మంది ఉప సంహరణ
- ఇక జోరందుకున్న ప్రచారం



కర్నూలు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): బరిలో తలపడేది అభ్యర్థుల లెక్క తేలింది. పీఠం నీదా నాదా అంటూ కురుక్షేత్రంలో పోరుకు సిద్ధం అయ్యారు. కర్నూలు ఎంపీ సహా ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే పీఠం కోసం 184 మంది అభ్యర్థులు 282 నామినేషన్లు దాఖలు చేశారు. అందులో వివిధ కారణాలతో 50 నామినేషన్లు తిరస్కరించారు. ఒకే అభ్యర్థి మూడు నాలుగుకు పైగా వేసిన నామినేషన్లలో ఒకటి మాత్రమే ఆమోదించారు. 99 నామినేషన్లు పక్కన పెట్టారు. సోమవారం 12 మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. సార్వత్రిక సమరంలో నువ్వా.. నేనా అంటూ తేల్చుకోవడానికి 121 మంది అభ్యర్థులు సై అంటున్నారు. అత్యధికంగా కర్నూలు అసెంబ్లీ నుంచి 25 మంది పోటీలో ఉంటే... అత్యల్పంగా మంత్రాలయం నుంచి 8 మంది మాత్రమే బరిలో ఉన్నారు. కర్నూలు ఎంపీ స్థానానికి 19 మంది పోటీలో ఉన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన తెలుగుదేశం పార్టీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్‌లకు పార్టీ గుర్తులు కేటాయించగా.. రిజిస్టర్డ్ పార్టీలు, స్వతంత్రులకు ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం లాటరీ పద్ధతిలో గుర్తులు కేటాయించారు. ఆ గుర్తులు పట్టుకొని మాకే మీ ఓటు అంటూ ఆయా పార్టీ అభ్యర్థులు సహా స్వతంత్రులు ప్రచారానికి సిద్ధమయ్యారు.

● 12 మంది విత్‌డ్రా

జిల్లాలో కర్నూలు పార్లమెంట్, కర్నూలు, కోడుమూరు (ఎస్సీ), ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటుగా నంద్యాల పార్లమెంట్ పరిధిలో పాణ్యం నియోజకవర్గం ఉంది. ఎంపీగా స్థానానికి 27 మంది అభ్యర్థులు 41 నామినేషన్లు వేశారు. 7 తిరస్కరణకు గురికాగా.. ఒకరు విత్‌డ్రా అయ్యారు. 19 మంది కొండారెడ్డి బురుజుపై జెండా ఎగరేసేందుకు సై అంటున్నారు. ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 12 మంది పోటీ నుంచి తప్పుకున్నారు. పలు నియోజకవర్గాల్లో స్వతంత్రులుగా బరిలో నిలిచిన అభ్యర్థులను పోటీ నుంచి తప్పించేందుకు ప్రధాన పార్టీ నాయకులు ముఖ్యంగా వైసీపీ నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కర్నూలు నుంచి 41 మంది నామినేషన్లు వేస్తే 13 మంది తిరస్కరణలో వెళ్లిపోగా ఇద్దరు విత్‌డ్రా చేసుకున్నారు. వైసీపీ అభ్యర్థిగా ఇంతియాజ్ పోటీ చేస్తున్నారు. అదే సామాజికవర్గానికి చెందిన పలువురు అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేశారు. వారిలో సామాజికవర్గంలో పట్టు కలిగిన స్వతంత్రులను పోటీ నుంచి తప్పించేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. అయితే.. వారు ససేమిరా అన్నట్లు సమాచారం. దీంతో పోటీలో 25 మంది మిగిలారు. ఇక్కడ రెండు ఈవీఎం యంత్రాలు వినియోగించాల్సి ఉంది. కోడుమూరులో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. ఇక్కడ కూడా స్వతంత్రులను విత్‌డ్రా చేయించడానికి ప్రధాన పార్టీ నాయకులు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. పాణ్యంలో 14 మంది బరిలో మిగిలారు. వారిలో కొందరిని తప్పించాలని అధికార పార్టీకి చెందిన ఓ కీలక నాయకుడు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అదే క్రమంలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల్లో ఏజెంట్ ఫారాల కోసం ఒకరిద్దరు స్వతంత్రులను పోటీ చేయించినట్లు తెలుస్తుంది.

● ఆ మూడు చోట్ల స్వతంత్రులకు గ్లాస్ టంబ్లర్ గుర్తు

ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీలకు కేటాయించిన గుర్తులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులను పోలిన గుర్తులు స్వతంత్రులకు కేటాయించరాదని రాజకీయ నాయకులు కోరుతున్నారు. జనసేన పార్టీకి ఎన్నికల సంఘం టీ గ్లాస్ గుర్తును కేటాయించింది. ఆ గుర్తును పోలిన గ్లాస్ టంబ్లర్ గుర్తు స్వతంత్రులకు కేటాయించడం విమర్శలకు తావిస్తుంది. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి భరత్ ఎస్, పత్తికొండ నియోజకవర్గంలో నేషనల్ నవక్రాంతి పార్టీ అభ్యర్థి వాల్మీకి పెద్దయ్య, ఆదోని నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి జి. యువరాజ్.. ఈ ముగ్గురికి గ్లాస్ టంబ్లర్ గుర్తు కేటాయించారు. ఇక్కడ జనసేన అభ్యర్థులు పోటీలో లేరు. ఆ గుర్తు వల్ల ప్రధాన పార్టీ అభ్యర్థులకు ఇబ్బందులు ఉండవని ఎన్నికల అధికారులు అంటున్నారు. అయితే.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా బరిలో దిగాయి. ఇక్కడ జనసేన టీ గ్లాస్ గుర్తుకు ఏమాత్రం తీసిపోని గ్లాస్ టంబ్లర్ గుర్తు స్వతంత్రులకు ఇవ్వడం వల్ల.. జనసేన అభిమానులు ఆ గుర్తు తమదేనని పొరబడితే కూటమికి చెందిన టీడీపీ, బీజేపీ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. దీనిపై ఎన్నికల అధికారులు పునరాలోచించాలని కోరుతున్నారు.

● నియోజకవర్గాల వారిగా బరిలో మిగిలిన అభ్యర్థులు

నియోజకవర్గం	నా. వే.అ	తి.ణ	ఉ.ణ	బ.అ
కర్నూలు పార్లమెంట్	27	7	1	19
కర్నూలు అసెంబ్లీ	41	13	2	25
కోడుమూరు (ఎస్సీ)	21	5	2	14
ఎమ్మిగనూరు	16	5	-	10
మంత్రాలయం	12	2	2	8
ఆదోని	16	4	1	10
ఆలూరు	15	2	1	12
పత్తికొండ	14	4	2	9
పాణ్యం	23	9	1	14
మొత్తం	184	50	12	121

గమనిక: నా.వే.అ: నామినేషన్లు వేసిన అభ్యర్థులు. తి.ణ: తిరస్కరణ. ఉ.ణ: ఉప సంహరణ. బ.అ: బరిలో ఉన్న అభ్యర్థులు.



కోడుమూరు నియోజకవర్గం మారుమూల ప్రాంతంలో జన్మించి ఢిల్లీ స్థాయికి ఎదిగి దేశ రాజకీయ చరిత్రలో మకుటం లేని నాయకులుగా సేవలు అందించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పదవులను చేపట్టి మచ్చలేని నాయకులుగా కోడుమూరుకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఒకరు రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య. మరొకరు రెండు సార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి. భారతదేశ, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆ ఇద్దరూ ఎనలేని సేవలందించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవులు చేపట్టినప్పటికీ సొంత ప్రయోజనాల కోసం చిల్లిగవ్వ కూడా ఆశించలేదు, మచ్చలేని నాయకులుగా జాతీయ స్థాయిలో ఆ ఇద్దరు ఆదర్శంగా నిలిచారు. ఇప్పటికి వీళ్లు చేసిన సేవలు, నీతి నిజాయితీ గుర్చి పలు రాజకీయ నాయకులు, ప్రజలు స్మరించుకుంటూ ఉంటారు. ఈ సాధారణ ఎన్నికల సందర్భంలో వాళ్ల గురించి మాట్లాడుకోవడం సముచితం.

కోడుమూరు, ఏప్రిల్ 29



మచ్చలేని నాయకులు

● వేర్వేరు సందర్భాల్లో ముఖ్యమంత్రులు ● జాతీయ స్థాయిలో కోడుమూరుకు కీర్తి ప్రతిష్టలు

తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య

నాడు కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలుకు అతి సమీపంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14న నిరుపేద కుటుంబంలో జన్మించారు సంజీవయ్య. నెహ్రూతో సార్ అనిపించుకునే స్థాయికి దామోదరం సంజీవయ్య ఎదిగారు. ఎన్నో రాజకీయ పదవులు వరించినా ఆయన మాత్రం సాధారణ మనిషిలాగే జీవించారు. పెద్దపాడు నుంచి కాలినడకన వెళ్లి కర్నూలులో డిగ్రీ దాక చదువుకున్నారు. డిగ్రీ అనంతరం మద్రాసులో లా పూర్తి చేశారు. 1954 సంవత్సరంలో ఉపాధ్యాయిని అయిన కృష్ణవేణిని వివాహం చేసుకున్నారు. వీరికి సంతానం లేకపోవడంతో సుజాత అనే బాలికను దత్తత తీసుకున్నారు.

రాజకీయ ప్రస్థానం :

లా అనంతరం ఆయన 1950లో ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1952లో రాజాజీ మంత్రివర్గంలో పని చేశారు. మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖ మంత్రిగా పని చేశారు.

● 1953లో ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం మంత్రివర్గంలో ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖ మంత్రిగా సేవలు అందించారు.

● 1955లో బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో రాష్ట్ర రవాణా వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారు. 1956లో నీల సంజీవరెడ్డి మంత్రివర్గంలో స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా : 1960 జనవరి 11న ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 1962 వరకు మార్చి 29 వరకు అతి చిన్న వయస్సులో 38 సంవత్సరాలకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించారు. దామోదరం సంజీవయ్య నీతి, నిజాయితీ, సేవలు దేశానికి చాలా అవసరమని గుర్తించిన అప్పటి ప్రధాన మంత్రి నెహ్రూ గాంధీ కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించారు.

కేంద్ర మంత్రిగా బాధ్యతలు : 1964 నుంచి 1967 వరకు నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి హయంలో కేంద్ర క్యాబినెట్‌లో శ్రమ, ఉద్యోగ, పరిశ్రమల శాఖ మంత్రిగా దేశానికి సేవలందించారు.

● 1970లో ఇందిరాగాంధీ కేంద్ర ప్రభుత్వంలో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు.

● 1971 నుంచి 1972 మధ్య అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పార్టీకి సేవలు అందించారు.

దామోదరం సంజీవయ్య కృషికి నిదర్శనం గాజులదిన్నె ప్రాజెక్టు



దామోదరం కృషితోనే గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణం

ప్రస్తుతం కోడుమూరు, డోన్, పత్తికొండ, కర్నూలు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిస్తున్న గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణానికి దామోదరం సంజీవయ్య కృషి చేశారు. 1971లో గాజులదిన్నె ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించారు. 4.50 టీఎంసీల సామర్థ్యం గల ఈ ప్రాజెక్టును అప్పట్లో సుమారు రూ.2.60కోట్లతో 1987లో పనులను పూర్తి చేశారు.

పెద్దాయనగా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి :

పెద్దాయన అనగానే కర్నూలు జిల్లా ప్రజలకు గుర్తుకు వచ్చేది కోట్ల విజయభాస్కర్‌రెడ్డి. మచ్చలేని మహానాయకుడిగా జాతీయ స్థాయిలో పేరు సంపాందించారు. కోట్లు సంపాదించలేదు కానీ కోట్లాది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు. కోడుమూరు మండలం లద్దగిరి గ్రామం కోట్ల స్వగ్రామం. 1920 ఆగస్టు 16న రైతు కుటుంబంలో జన్మించిన కోట్ల మద్రాసు న్యాయకళాశాలలో లా పూర్తి చేశారు. జీవిత భాగస్వామి శ్యామలారెడ్డి. వీళ్లకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూమార్తెలు.

అంచెలంచెలుగా ఎదిగిన కోట్ల

ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలు అందించాలని పెద్దాయన కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రాజకీయం వైపు అడుగులు వేశారు. కర్నూలు జడ్పీ చైర్మన్‌గా సేవలు అందించారు. 1953లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1955లో ఎమ్మిగనూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1967లో ఏపీ శాసన మండలి సభ్యుడిగా ఎన్నికై కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో సహకార, భారీ నీటి పారుదల, ఆర్థిక శాఖలకు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్ పార్టీలో అంచంలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయిలో ఆయన పేరును నిలుపుకున్నారు. 1977లో ఆరవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇలా ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఐదు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పదవులను చేపట్టారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావు మంత్రి వర్గంలో కేంద్ర మంత్రిగా షిప్పింగ్, రవాణా, పరిశ్రమలు, కంపెనీ వ్యవహారాలు, న్యాయశాఖ మంత్రిగా దేశ ప్రజలకు సేవలు అందించారు.

రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు సార్లు ఎన్నికై ప్రజలకు సేవలందించారు. 1982 నుంచి 1983 వరకు మొదటిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1992 నుంచి 1994 వరకు రెండోసారి ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పాలన సాగించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అవినీతి ఆరోపణలకు దూరంగా ఉండి మచ్చలేని నాయకుడిగా నిలిచారు. కేంద్ర మంత్రుల నిజాయితీపై 1991లో ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ పత్రిక ఓ సర్వే నిర్వహించింది. ఇందులో కోట్లకు ప్రథమ స్థానం దక్కింది. వయస్సు రీత్యా 1999న ఆయన రాజకీయాల నుంచి వైదొలిగారు.

రైతుల సంక్షేమం కోసం :



కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతో శ్రమించారు. ముఖ్యంగా రాయలసీమ రైతుల కోసం కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాల్వ ఆధునికీకరణ పనులు చేయించారు. రైతులకు సాగునీరు అందించిన ఘనత ఆయనకు దక్కుతోంది. శ్రీశైలం కుడి కాలువ, సుంకేశుల రెగ్యులేటర్, తెలుగుగంగ నిర్మాణ శాశ్వత పనులు చేపట్టి రైతులకు అండగా నిలిచారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

13 రకాల కార్డుల్లో ఏది ఉన్నా ఓటు వేయవచ్చు..




కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 29: కార్మిక శాఖ 2024 మే 13న సెలవు రోజును ప్రకటించింది. అంటే ఆరోజు ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రటించింది. అయితే ఆరోజు సెలవు దినం కాదు ఓటింగ్‌లో పాల్గొనే రోజుగా గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటరు తమ అమూల్యమైన ఓటును మంచి అభ్యర్థులు వేసి, సుపరిపాలనకు నాంది పలకాలి. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు 13 రకాల గుర్తింపు కార్డులుల్లో ఏదో ఒకటి ఉన్నా.. ఓటు వజ్రాయుధమని చాటేందుకు ప్రతి ఒక్కరూ విధిగా తమ హక్కును వినియోగించుకోవాలి. వివిధ కారణాలు చూపుతూ ఓటు వేసేందుకు ససేమిరా అనే వారు దాదాపు ఐదు నుంచి పది శాతం మంది ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటి ఓటర్లపై ఈ దఫా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే పోలింగ్ శాతం మరింత పెంచవచ్చు. ఓటింగ్ ప్రక్రియ జరిగే రోజున పోలింగ్ స్టేషన్‌ను గుర్తించడానికి ఓటర్లు ఈసీఐ. జీవో వీఇన్ వెబ్ సైట్‌లో తెలుసుకోవచ్చు లేదా.. ఓటరు హెల్ప్‌లైన్ నెంబర్ 1950, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రాల వివరాలను పొందవచ్చు

ఓటు వేయాలంటే ఈ గుర్తింపు పత్రాలు ఉండాల్సిందే..

- ఓటరు గుర్తింపు కార్డు
- ఆధార్ కార్డు
- పాన్ కార్డు
- ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు
- సేవా గుర్తింపు కార్డు
- బ్యాంకు, పోస్టాఫీసు పాస్ బుక్‌లు
- ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు
- డ్రైవింగ్ లైసెన్స్
- పాస్ పోర్టు
- ఎన్‌పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు
- పెన్షన్ డాక్యుమెంట్స్
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఎన్నికలకు అధికారులు జారీ చేసిన ప్రత్యేక గుర్తింపు కార్డులు
- ఉపాధి హామీ జాబ్ కార్డు

పేదలపై జగన్

● విద్యుత్ చార్జీలతో గురిపెట్టిన వైసీపీ ● ఐదేళ్లలో 9 సార్లు చార్జీల పెంపు



కల్లూరు, ఏప్రిల్ 29: పేదలనే టార్గెట్ చేసుకుని వారిపై అన్ని విధాలుగా పన్నుల భారం మోపడంతో సీఎం జగన్‌ను మించిన వారెవ్వరూ ఉండరు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అగ్గిపెట్టె నుంచి ప్రతీది ధర పెరిగింది. ధరతో పాటు పన్నులూ పెంచేశారు. ఇక మరీ ముఖ్యంగా విద్యుత్ బిల్లులు చూస్తేనే పేదలు హడలెత్తిపోతున్నారు. ఎన్నడూ లేనంతగా సీఎం జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో విద్యుత్ చార్జీలను ఏకంగా 9సార్లు పెంచేశాడు. గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వినియోగదారులపై ఎడాపెడా విద్యుత్ చార్జీల భారాన్ని వేశాడు. ప్రతి నెల విద్యుత్ విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే బాదుడు ఏస్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజల కుటుంబాలకు విద్యుత్ బిల్లులు మోయలేని భారంగా మారాయి.

● **ఎడాపెడా బాదుడు**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తపేర్లతో జనంపై విద్యుత్ చార్జీల మోత మోగించారు. మొదట్లో ఉన్న స్లాబులు మార్చి విద్యుత్ చార్జీలను పెంచారు. ఆ తర్వాత ట్రూఅప్ చార్జీలంటూ 2014-15 నుండి 2018-19 మధ్యకాలంలో వినియోగించిన విద్యుత్ చార్జీలు వసూలు చేయడం మొదలుపెట్టింది. అనంతరం ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట మరోసారి జనంనెత్తిన వేసి దండుకోవడం ప్రారంభించారు. అదనపులోడు మాటున వినియోగదారుల ముక్కుపిండి వసూలు చేశారు. ఇలా వినియోగదారుల నుండి వివిధ రకాల పేర్లతో విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారు. వాటితో పాటు ఫిక్స్‌డ్ చార్జీల పేరిట రూ.10, కస్టమర్ చార్జీల పేరిట రూ.45 ఎలక్ట్రిసిటి చార్జీల పేరిట రూ.5.65. ఎఫ్‌పీపీసీ చార్జీలంటూ రూ.35 నుంచి 45 రూపాయలు ప్రతి నెల వసూలు చేస్తున్నారు. ఇక సర్‌చార్జీల పేరిట మరో రూ.25 వసూలు చేస్తున్నారు. ఈక్రమంలో ప్రతినెలా రూ.150 రూపాయలు అదనంగా వినియోగదారుడి నుంచి వసూలు చేస్తున్నారు.

ఇలాంటి బాదుడు ఎన్నడూ లేదు



ఐదేళ్ళలో విద్యుత్ చార్జీలు పెరిగిన విధంగా ఎన్నడూ చూడలేదు. ప్రతినెలా వందలు, వేల కరెంటు బిల్లు వస్తోంది. ఇంట్లో ఏమైనా కరెంటు వస్తువులు పెరిగాయా అంటే అదీలేదు. ఈ కరెంటు బిల్లుల బాదుడు తట్టుకోలేక ఎండాకాలం కూటల్ వాడటం లేదు. మధ్యతరగతి కుటుంబాలకు కరెంటు బిల్లులు భారంగా మారాయి.

- శేఖర్ పెద్దపాడు


సగానికి పైగా పెరిగింది



గతంలో మా ఇంటికి ప్రతి నెలా రూ.200 నుండి రూ.275 మధ్య కరెంటు బిల్లు వచ్చేది. ఇప్పుడైతే ఏకంగా రూ.550 దాటుతోంది. సగానికి సగం కరెంటు బిల్లు పెరిగింది. సగానికి సగం కరెంటు బిల్లు పెరిగింది. కరెంటు వాడిన దానికంటే అదనంగా వేస్తున్న చార్జీలే అధికంగా ఉన్నాయి. ఇంత దారుణ పరిస్థితి గతంలో లేదు.

- కల్లూరు-2 ప్రవీణ్‌కుమార్

మాయమాటలు చెప్పేందుకు వచ్చేస్తున్నారు



ఆదోని, ఏప్రిల్ 29: సార్వత్రిక ఎన్నికల వేళ తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఒక నాయకుడు చెబుతుండగా.. మరో నాయకుడు ఏ పని చేయకుండానే అన్ని వసతులు కల్పిస్తామని చెబుతున్నాడు. ఇంకో నాయకుడు తమను గెలిపిస్తే గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తామని నమ్మబలుకుతూ ఓటర్లను మభ్యపెట్టేందుకు వస్తున్నారంటూ ఇద్దరు మహిళల మధ్య సంభాషణ ఇలా జరిగింది.

● పద్మ: ఏమక్కా.. నాయకులు మళ్లీ ఊళ్లోకి వస్తున్నారంట..

● దీప: అవునే.. ఐదేళ్ల క్రితం ఓటు వేశాం కదా.. ప్రజలకు వీళ్లు చేసిందేమీ లేదు.

● పద్మ: ఏసీ కార్లలో తిరగడం తప్పితే ప్రజలకు ఒరగబట్టిందేమి లేదు.

● దీప: మాయమాటలు చెప్పారే తప్ప, పరిష్కారం ఏదీ?

● పద్మ: ఈసారి ఏం చెబుతారో విని వారిని అక్కడికక్కడే కడిగేద్దామక్కా

● దీప: నిజమే. మంచి వారికి ఓటు వేసి మాయమాటలు చెప్పే వారికి చెక్ పెట్టేద్దాం.

● పద్మ: కొందరు డబ్బులు అంటున్నారు అక్కా మరి కొందరేమో చీరలు, జాకెట్ ఇచ్చి తమ ఇంటి ఆడపడుచులా చూస్తారంటక్కా

● దీప: వారిచ్చే చీరలు రెండు రోజుఏ పనికి వస్తాయి. ఐదేళ్ల పాటు స్వచ్ఛమైన పాలన అందించే వారికే ఓటు వేసి గెలిపిద్దాం. మహిళలను గుర్తించి మన ఎదుగుదలకు సహకరించే వారికే మద్దతు తెలుపుదాం.

● పద్మ: వాళ్లు వీళ్లు అంటున్నారని అవేమీ పట్టించుకోకుండా మంచి నాయకుడికే ఓటు వేద్దాం. వారిచ్చే డబ్బు కూడా తీసుకునేదే వద్దు.

● దీప: ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి దాటవేస్తున్నారు. సమస్యలుతీర్చిందిలేదు. అలా కాకుండా వచ్చిన నాయకుడికి మన సమస్యలు విన్నవించి వాటి పరిష్కారం చేయాలని తమకేమి డబ్బు అవసరం లేదని చెప్పి పని చేయించుకుందాం.

● పద్మ: అవునక్కా అదే పని చేద్దాం.

కర్నూలు అసెంబ్లీ బరిలో 25 మంది

- రెండు నామినేషన్ల ఉపసంహరణ



టాటరీ పద్ధతిలో ఎన్నికల గుర్తు కేటాయిస్తున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 29: 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి 25 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజు కేవలం ఇద్దరు మాత్రమే ఉపసంహరించుకున్నారు. మొత్తం 41 నామినేషన్ల పరిశీలనలో పద్నాలుగింటిని తిరస్కరించారు. తాజాగా ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బరిలో 25 మంది అభ్యర్థులు నిలిచారు. 16 మంది అభ్యర్థులు ఉంటే ఒక్క ఈవీఎం వినియోగించాల్సి ఉంటుంది. కానీ కర్నూలు అసెంబ్లీకి 25 మంది అభ్యర్థులు ఉండటంతో రెండో ఈవీఎం ఉపయోగించాల్సిన పరిస్థితి నెలకొంది. టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, బహుజన సమాజ్ పార్టీలకు మినహా మిగతా స్వంతంత్ర అభ్యర్థులకు లాటరీ పద్ధతిన రిటర్నింగ్ అధికారి భార్గవతేజ ఎన్నికల గుర్తులను కేటాయించారు.

సోషల్ మీడియాలో ఫొటోలు వద్దు



తెలుసుకుందాం

కర్నూలు కలెక్టరేట్ /కల్లూరు, ఏప్రిల్ 29: స్మార్ట్‌ఫోన్లు వచ్చిన తరువాత ప్రతిదీ ఫొటో తీసేస్తున్నాం. సామాజిక మాధ్యమాల్లో పెట్టేస్తున్నాం. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల సమయంలో మాత్రం తీసిన ప్రతి ఫొటో సామాజిక మాధ్యమాల్లో పెట్టడం చట్టవిరుద్ధం. దీన్ని అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఫొటోలు పెడితే ఎన్నికల సంఘం తీసుకునే చర్యలకు సిద్ధం కావాల్సిందే. ఓటువేసే సమయంలో తెలిసో తెలియకో సెల్ఫీ తీసుకుంటే ఎన్నికల నియమావళి 49-ఎం(ఓట్లు రహస్యం) ప్రకారం నేరం. చట్టప్రకారం ఆ ఓటరును బయటకు పంపేస్తారు. ఆ ఓటును 17-ఏలో నమోదు చేస్తారు. ఓట్లు లెక్కించేటప్పుడు పరిగణలోకి తీసుకోరు. నిబంధన 49-ఎం ప్రకారం అందులైన ఓటర్లు తమ ఓటు వేయడానికి 18 సంవత్సరాలు దాటిన సహాయకుడిని వెంట తీసుకెళ్లవచ్చు. సహాయకుడు అతడి ఓటును బహిర్గతపరచనని నిబంధన 10లో ధ్రువీకరించాల్సి ఉంటుంది.

సమస్యలను మేనిఫెస్టోలో చేర్చండి


టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీయూడబ్ల్యూజే వినతి



టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 29: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను 2024 ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా సమితి ఆధ్వర్యంలో జర్నలిస్టు నేతలు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గూడూరు వచ్చిన చంద్రబాబు నాయుడును ఐజేయూ నాయకులు గోరంట్ల కొండప్ప, కె. నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈఎన్ రాజు, కె. శ్రీనివాసులు గౌడ్, ఆర్గనైజింగ్ బి. సుంకన్న, కోశాధికారి అంజి తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తమ సమస్యలను కూడా చేర్చి పరిష్కార మార్గం చూపాలని కోరారు. ముఖ్యంగా అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడియేషన్, అర్హులైన జర్నలిస్టుకు 3 సెంట్ల స్థలంతోపాటూ ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు పకడ్బందీగా అమలు చేయడంతో పాటూ రూ.25 లక్షల వరకు వైద్య ఖర్చులు పెంచాలని కోరారు. జర్నలిస్టులకు ప్రమాద బీమా అమలు చేసి, బీమా కింద రూ.25 లక్షలు బాధిత జర్నలిస్టు కుటుంబానికి అందేలా చూడాలన్నారు. జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్న నేపథ్యంఓ ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. సమస్యలను పరిశీలించి, మేనిఫెస్టోలో చేర్చి జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు చంద్రబాబు నాయుడును కోరారు. సమస్యలపై స్పందించిన చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఏ అభ్యర్థీ నచ్చలేదా? నోటాకు ఓటు వేయండి



ఆదోని టౌన్, ఏప్రిల్ 29: ఎన్నికలలో పోటీ పడుతున్న అభ్యర్థులలో ఎవ్వరూ ఓటరుకు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేయవచ్చు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)లో చివరన నోటా (వైవేవీ కావు) అనే బటన్‌ను ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలోని ఏ అభ్యర్థిని కూడా ఓటటు ఇష్టపడని సందర్భాలు ఎదురు కావచ్చు. అటువంటప్పుడు ఈవీఎంలలో ఉండే నోటాకు ఓటు వేసే అవకాశాన్ని ఈసీ కల్పించింది. 2013లో నోటాను ప్రవేశపెట్టింది. ఈ నోటా బటన్‌ను అందరు అభ్యర్థుల పేర్ల చివరన కేటాయించారు. ఓటరు తన ఓటును నోటాకు వేయడం వల్ల పోలింగ్ శాతం తగ్గకుండా ఉంటుందని ఒక అభిప్రాయం. గతంలో ఆదోని నియోజకవర్గంలో జరిగిన ఎన్నికలలో నోటాకు పోలైన ఓట్లు ఈ విధంగా ఉన్నాయి.

- 2014 అసెంబ్లీ ఎన్నికలలో నోటాకు 830 ఓటు
- 2019 అసెంబ్లీ ఎన్నికలలో 1519 ఓట్లు
- 2021 మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలలో నోటాకు 558 ఓట్లు వచ్చాయి.

విజయానికి విల్లంబు



నారపురెడ్డి కుంట చెంచులతో కలసి విల్లంబు ఎక్కుపెట్టిన బుడ్డారాజశేఖర్‌రెడ్డి

విజయం నాదే నంటూ చెంచులతో కలసి శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విల్లంబుతో ఎన్నికల గురి సంధించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బండిఆత్మకూరు మండలంలోని చిన్న దేవళాపురంలో నారపురెడ్డికుంట చెంచులతో బుడ్డా మమేకమై ఓట్లు అభ్యర్థించారు. చెంచుల ఇచ్చిన విల్లు, అంబు తీసుకుని ప్రత్యర్థి పార్టీలపై ఇలా రాజకీయ విల్లంబును సంధించారు.

-బండిఆత్మకూరు

చంద్రబాబు సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 29: నందికొట్కూరు పట్టణంలో సోమవారం సాయంత్రం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం బహిరంగ సభకు జూపాడుబంగ్లా మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. జూపాడుబంగ్లా, మండ్లెం, తూడిచర్ల, తాటిపాడు, తరిగోపుల, పారుమంచాల, తర్తూరు, తంగడంచ, 80బన్నూరు తదితర గ్రామాల నుంచి బైకుర్యాలీలతో పాటు వాహనాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు.

పాములపాడు: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు పాములపాడు మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో బయలుదేరారు. దీంతో గ్రామాలు పసుపు జెండాలతో ఎటు చూసిన టీడీపీ శ్రేణులతో కళకళలాడాయి. దాదాపు 300 వాహనాల్లో టీడీపీ, జన సైనికులు, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

టీడీపీతోనే యువతకు భవిష్యత్తు: ఫరూక్



ఎం. కృష్ణాపురంలో ప్రచారం చేస్తున్న ఎన్ఎండీ ఫరూక్

గోస్పాడు, ఏప్రిల్ 29: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే యువతకు, రైతులకు మంచి భవిష్యత్తు ఉంటుందని నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం ఎం .కృష్ణాపురంలో పర్యటించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఫరూక్ మాట్లాడుతూ రైతులను, యువతను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, ఉద్యోగాలు లేక చదువుకున్న యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అదే విధంగా ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడంతో సాగునీరు అందక రైతులు ఎంతో కష్టపోయారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన రవీంద్రనాథ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఎన్ఎండీ ఫరూక్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తులసీశ్వరరెడ్డి, బాలీశ్వరరెడ్డి, నూకల మురళీకృష్ణ, ఖాదర్‌బాషా, శివరామిరెడ్డి, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం అసెంబ్లీ ఎన్నికల్లో 18 మంది పోటీ

ఆత్మకూరు, ఏప్రిల్ 29: శ్రీశైలం నియోజకవర్గంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 18 మంది బరిలో నిలిచినట్లు ఆర్వో సుధారాణి పేర్కొన్నారు. ఈసందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ.. ఈనెల 26న జరిగిన నామినేషన్ల పరిశీలనలో భాగంగా 19 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్లు తెలిపారు. అయితే వీరిలో మునగాల నాగ మల్లికార్జున రెడ్డి అనే ఇండిపెండెంట్ అభ్యర్థి తన నామినేషన్‌ను వెనక్కి తీసుకోవడంతో ప్రస్తుతం 18 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు తెలిపారు. బుడ్డా రాజశేఖరరెడ్డి(టీడీపీ) సింగారెడ్డి చక్రపాణిరెడ్డి(వైసీపీ) చింతా నాగేశ్వరరావు(జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ), సయ్యద్‌మహ్మద్ సికిందర్‌బాషా(జైభారత్ నేషనల్ పార్టీ), పల్లె చంద్రశేఖర్ (బహుజన సమాజ్ పార్టీ), మహ్మద్ యూనస్ (ఎస్‌డీపీఐ), ఆసర్ సయ్యద్ ఇస్మాయిల్ (కాంగ్రెస్), గుండ్ల మల్లికార్జున (నేషనల్ మహాసభ పార్టీ), జయనారపు రెడ్డి (జాతీయ జనసేన పార్టీ) లోకేశ్వరరెడ్డి (జై హిందూస్థాన్ పార్టీ), యనకండ్ల మధు (సమాజ్‌వాదీ పార్టీ), కంపమల్ల మధుగౌడ్ (నవభారత నిర్మాణ సేవా పార్టీ), మేడిగ సుస్మిత (జైభీమ్‌రావ్ భారత్ పార్టీ), పెద్దిరెడ్డి గంగాధర్‌రెడ్డి, పట్టికల్ల ఇలియాస్, అల్లె ఈశ్వరరెడ్డి, యాలూరి తిమ్మయ్య, జయకుమార స్వామి (ఇండిపెండెంట్) అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ఆత్మకూరురూరల్, ఏప్రిల్ 29: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం టీడీపీ నాయకులు ప్రచారం చేశారు. టీడీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


వెలుగోడు: పట్టణంలో టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 107,109 బూతులలో మోమిన్ రసూల్, అమీర్ అలి ఖాన్, 110 బూతులో ఆసర్ వజీర్, ఖలీలుల్లా ఖాన్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సురేష్, గిరి, ఫజల్ రషీద్ ఖుద్దూస్ సద్దాం, ఖాజా, సర్ఫరాజ్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడి అనుమానాస్పద మృతి

ఆత్మకూరురూరల్, ఏప్రిల్ 29: ఆత్మకూరు పట్టణ శివార్లలో ఆర్టీటీ కాలనీలో నివాసముంటున్న మహేష్ (38) అనే పాత్రికేయుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. వివరాలివి.. ఆర్టీటీ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకొని మహేష్ ఒక్కరే నివాసం ఉంటున్నారు. ఆయనకు ఇంకా పెళ్లి కాలేదు. ఆదివారం రాత్రి అక్కడే నిద్రించారు. అయితే తెల్లారేసరికి పక్కన ఉన్న గది వరండాలో గాయాలతో మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు, కుటుంబ సభ్యులతో ఘటనా స్థలానికి చేరుకుని మహేష్ మృతిపై అక్కడ ఆరా తీశారు. అనంతరం మృతున్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుని ఒంటిపై గాయాలు ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు మహేష్ తల్లి నెత్తికొప్పుల సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు.

టీడీపీకి 50వేల మెజారిటీ ఇస్తే.. 1.5 లక్షల ఎకరాలకు నీరు

● నందికొట్కూరు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించిన చంద్రబాబు ● నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి



మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు, ఏప్రిల్ 29: నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీకి 50 వేల మెజార్టీ ఇస్తే... 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చంద్రబాబు ప్రణాళికలు రచించారని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. నందికొట్కూరులో ప్రజాగళం సభలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కేసీ కెనాల్ రైతాంగాన్ని ఆదుకున్న అపర భగీరథుడు చంద్రబాబు అని ఆయన అన్నారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది ఒక్క టీడీపీలోనే అని ఆయన అన్నారు. టీడీపీ హయాంలో నందికొట్కూరు అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు వైసీపీ హయాంలో నియోజకవర్గం వెలవెలబోతుందన్నారు. బాబు సీఎం అయితే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.

టీడీపీలోకి రబ్బాని గ్రూప్స్ అధినేత మాబుసాహెబ్

నందికొట్కూరులో ముస్లిం, మైనార్టీలకు పెద్దగా ఉన్న రబ్బాని గ్రూప్స్ అధినేత తాటిపాడు మాబుసాహెబ్ చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనతో పాటు ఆయన కుమారులు నందికొట్కూరు మున్సిపాల్టీ వైసీపీ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ టీడీపీ కండువా కప్పుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని జాకీర్ చంద్రబాబుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు దామోదర్‌రెడ్డి, జనసేన నాయకుడు సురేష్, రవికుమార్ ఉన్నారు.

హోరెత్తిన జనం:

చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం సభకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం హోరెత్తారు. చీకటిని సహితం లెక్క చేయకుండా జనం కదలకుండా నిలిచారు. జనం భారీగా రావడంతో చంద్రబాబు గంటకు పైగా ఉపన్యాసం ఇచ్చారు.

అల్లూరులో బస

ప్రజాగళం సభ అనంతరం చంద్రబాబు అల్లూరు గ్రామానికి చేరుకున్నారు. మాండ్ర శివానందరెడ్డి ఇంటి వద్ద బస చేశారు.

ఇంటి ఆడపడుచును తోసివేయించడం బాధాకరం: శబరి

నందికొట్కూరు/పగిడ్యాల: జూపాడు బంగ్లా మండలంలోని తర్తూరు రంగనాథస్వామి దర్శనానికి వెళ్లిన సమయంలో తన చిన్నాన్న బైరెడ్డి మల్లికార్జునరెడ్డి ఆయన అనుచరులతో తనను తోసివేయడం బాధాకరమైన విషయమని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి కన్నీటి పర్యంతమయ్యారు. నందికొట్కూరు పట్టణంలో సోమవారం నిర్వహించిన ప్రజాగళం సభలో ఆమె మాట్లాడుతూ తమ చిన్నాన్న మల్లికార్జునరెడ్డే తమను తోసి వేసి ఉంటే బాధపడేదానిని కాదని, ఇంటి ఆడబిడ్డను అని చూడకుండా ఆయన అనుచరులతో తోసి వేయడం ఎంతో బాధ కలిగించిందని అన్నారు. తమ తండ్రి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాజకీయ ప్రవేశం చేసినప్పటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంతోనే బైరెడ్డి అనే ముద్ర పడిందని, బైరెడ్డి అనే పేరును సిద్ధార్థరెడ్డి వాడుకుంటూ కుటుంబ మర్యాదకు భంగం కలిగిస్తున్నాడని అన్నారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాజకీయ వారసురాలిని తానేనని ఆమె అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఎంపీగా ఉన్న పోచా బ్రహ్మానందరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గానికి ఏమి చేయలేదన్నారు.


నందికొట్కూరు రూరల్:

చంద్రబాబుకు ఘన స్వాగతం

టీడీపీ అధినేత నందికొట్కూరులో ప్రజాగళం కార్యక్రమం నేపథ్యంలో అల్లూరు గ్రామంలోని హెలీప్యాడ్ వద్ద చేరుకున్నారు. టీడీపీ నాయకులు నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానంద రెడ్డి, నంద్యా ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరు అభ్యర్థి గిత్తా జయసూర్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, తమ్మడపల్లె విక్టర్, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పల్లె రఘురామి రెడ్డి, అల్లూరు గ్రామ సర్పంచు చిన్న నాగ లక్ష్మయ్య, మాబు సాహేబ్, గుండం రమణ రెడ్డి, గిరీశ్వర రెడ్డి, వివిధ మండలాల టీడీపీ కన్వీనర్లు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఎగరేస్తాం: జయసూర్య

20 ఏళ్ల తర్వాత నందికొట్కూరులో టీడీపీ జెండాను ఎగురవేస్తామని నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి నందికొట్కూరుకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిద్దూరు ఎత్తిపోతల, అలగనూరు రిజర్వాయర్ మరమత్తులు చేపట్టేందుకు తామన్నారు. యూటూబ్ స్టార్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేయలేదన్నారు. నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా? పేదలకు ఇళ్లు నిర్మించారా? అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ గెలిపించాలని కోరారు. 2024లో నవనందుల కోటలో టీడీపీ జెండాను ఎగురవేసి చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తానని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న చంద్రబాబు



జెండాను ఊపుతున్న కార్యకర్త



ఆనందోత్సాహంలో మహిళలు



మాబుసాహెబ్‌కు కండువా కప్పుతున్న చంద్రబాబు



విజయ సంకేతం చూపుతూ..

టీడీపీ వస్తే ఏటా రెండు పంటలకు నీరు: బుడ్డా



నారాయణపురంలో ప్రసంగిస్తున్న బుడ్డా రాజశేఖరరెడ్డి



అధిక సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

బండిఆత్మకూరు, ఏప్రిల్ 29: తెలుగుగంగ కింద మూడు సంవత్సరాలు రబీకి శిల్పా నీరు ఇవ్వలేదని, టీడీపీ అధికారంలోకి వస్తే ఏటా రెండు పంటలకు నీరు అందిస్తామని శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపురం, చిన్న దేవళాపురం, పెద్దదేవళాపురం, భోజనం గ్రామాల్లో సోమవారం బుడ్డా రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భారీగా హాజరైన జనాన్ని ఉద్దేశించి బుడ్డా ప్రసంగిస్తూ ఒక్క ఛాన్స్ ఇచ్చి ప్రజలంతా వైసీపీ అరాచక పాలన చవిచూసారని, మరోసారి, జగన్, శిల్పా మాయమాటలు నమ్మవద్దని సూచించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని, ఓంకారం రోడ్డును గుంతలమయం చేశారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే పింఛన్ రూ.4 వేలు, రైతులకు ఏటా రూ.20వేలు, నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.3వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితమని, అలాగే 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, తల్లికి వందనం కింద రూ.15వేలు అందిస్తామని చెప్పారు. పొదుపు మహిళలకు, మైనారిటీలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు టీడీపీ హయాంలోనే మేలు జరిగిందని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని అన్నారు. టీడీపీ గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు శశాంకరెడ్డి, సురేష్‌రెడ్డి, మనోహర్‌చౌదరి, వెంకటేశ్వర్లు, విజయరామిరెడ్డి, శంకర్, బుగ్గరాముడు, లింగారెడ్డి, నారాయణ, పాలశంకర్, మహేష్, సుంకన్న, వెంకటసుబ్బయ్య, అంబ్రోస్, కృష్ణారెడ్డి, రామలింగం, కృష్ణనాయక్, ప్రసాద్, మధురెడ్డి, మద్దిలేటి, బాలవెంకటరెడ్డి, నడిపెన్న, మల్లేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కడమలకాల్వ నాయకుడు సుబ్బలక్ష్మయ్య, మదన్ భూపాల్ ఆధ్వర్యంలో వైసీపీ కుటుంబాలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. చిన్నదేవళాపురం గ్రామానికి చెందిన వలంటీరు రాణి, సందా కుటింబీకులు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

ఆత్మకూరు: శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆత్మకూరు రిటైర్డు తహసీల్దార్ పాణ్యం రామకృష్ణుడు అన్నారు. సోమవారం ఆత్మకూరులో బుడ్డా శైలజమ్మ సమక్షంలో ఆయన తన బంధువర్గంతో కలిసి టీడీపీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను వైసీపీలోకి రావాలని అనేక మంది తనను ఒత్తిళ్లకు గురిచేసినప్పటికీ బుడ్డా కుటుంబంపై ఉన్న నమ్మకంతోనే టీడీపీలోకి వచ్చానని చెప్పారు. బుడ్డా శైలజమ్మ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి బుడ్డా రాజన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమెను సత్కరించారు. పాణ్యం ఆంజనేయులు వలంటీర్ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. నాయకులు బాషా, కిష్టయ్య, సాయిలు, శివారెడ్డి, వెంకట రామసుబ్బయ్య, రామ్మూర్తి, సతీష్, శ్రీనివాసులు, గిరి, ఉదయ్, నరేష్ తదితరులు ఉన్నారు.

● టీడీపీ, బీజేపీ పొత్తుపై వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ముస్లింలు నమ్మి మోసపోవద్దని బుడ్డా శైలజ సూచించారు. పట్టణంలోని 56, 58, 67, 71, 73 బూతుల్లో ఆమె పర్యటించి ముస్లిం మహిళలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. టీడీపీలోనే ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పించి వారి సంక్షేమ కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ప్రత్యేకించి దుకాన్ మకాన్, దుల్హన్ పథకం, విదేశీ విద్య, షాదీఖానా నిర్మాణాం, హజ్‌యాత్రకు చేయూత, రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాల పంపిణీ, ఇమామ్, మోజన్‌లకు వేతనాలు, ఇళ్ల పట్టాలు, గృహ నిర్మాణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను టీడీపీ హయంలోనే తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. సమావేశంలో ఆయా వార్డుల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



బుడ్డా శైలజ సమక్షంలో టీడీపీలో చేరిన ఆత్మకూరు విశ్రాంత తహసీల్దార్ పాణ్యం రామకృష్ణుడు

పనులను అడ్డుకున్న పిన్నాపురం గ్రామస్థులు

పాణ్యం, ఏప్రిల్ 29: మండలంలోని పిన్నాపురం సోలార్ పనులను గ్రామస్థులు, రైతులు సోమవారం అడ్డుకున్నారు. దీంతో పనుల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోలార్ నిర్మాణంలో కోల్పోయిన భూములకు పరిహారం చెల్లించకుండా పనులు చేస్తుండడంతో కోపోద్రిక్తులైన గ్రామస్థులు ట్రాక్టర్లతో సోలార్ పనులకు వెళ్లే రహదారులను మట్టితో మూసివేశారు. పాణ్యం, గడి వేముల ఎస్‌ఐలు అశోక్, వెంకటసుబ్బయ్య హుటాహుటిన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులతో చర్చించారు. పరిహారం చెల్లించేవరకు పనులను అడ్డుకుంటామని గ్రామస్థులు సోలార్ పనుల యంత్రాలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు పరిహారం చెల్లించేలా యాజమాన్యంతో మాట్లాడతామని పేర్కొనడంతో పోలీసులు హామీ ఇవ్వాలని భైఠాయించినట్లు తెలిసింది. 212 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూములకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను శాంతింపజేసి పరిహారం ఇవ్వడానికి శాయశక్తులా కృషి చేస్తామని రైతులను శాంతింపజేసి పోలీసులు అక్కడినుంచి గ్రామానికి తరలించారు. దీంతో ఉద్రిక్త వాతావరణం సద్దుమణిగింది.



సోలార్ పనులను అడ్డుకుంటున్న గ్రామస్థులు, రైతులు

వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ

శ్రీశైలం, ఏప్రిల్ 29: శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవను దేవస్థానం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి వేదికపై ఆశీనులను చేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో పూజలు చేశారు. అనంతరం సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. తరువాత ఉత్సవమూర్తులను వెండి రథంపై ఆశీనులనుజేసి ప్రత్యేక పూజలు, మంగళ హారతులు జరిపి ఆలయ ప్రాంగణంలో రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో సోమవారం తిరుచానూరుకు చెందిన శివనాట్య కళా నిలయం బృందంచే సంప్రదాయ నృత్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గణేశస్తుతి, శివపంచాక్షరి, శివతాండవం, భో..శంభో తదితర గీతాలకు కళాకారులు నృత్య ప్రదర్శనతో అలరించారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

'అరాచక పాలనకు అంతం తప్పదు'

చాగలమర్రి, ఏప్రిల్ 29: వైసీపీ అరాచక పాలనకు అంతం తప్పదని ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి అన్నారు. సోమవారం చిన్నబోదనం గ్రామంలో వైసీపీకి చెందిన యామా రామకృష్ణారెడ్డి, హితైష్‌రెడ్డి, తేజారెడ్డి, మనోహర్‌రెడ్డితో పాటు పది కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీ చేరాయి. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, శజ్జారెడ్డి, శేఖర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

'రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్'

రుద్రవరం, ఏప్రిల్ 29: దేశంలో రాజధానిలేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాచినేనిపల్లె, చందలూరు గ్రామాల్లో సోమవారం ప్రజాగళం యాత్రలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎల్‌వీ రంగనాయకులు, రామనాథ్‌రెడ్డి, కాంత్ తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

దొర్నిపాడు, ఏప్రిల్ 29: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజన్ ఉన్న నాయకుడు, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని భార్గవ్‌రామ్‌నాయుడు, బుర్రారెడ్డిపల్లె సర్పంచ్ గుండ్రాతి సుబ్బయ్య అన్నారు. సోమవారం మండలంలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలో వైసీపీ నుంచి టీడీపీలోకి కె.నారపురెడ్డి, కె.వివేకానందరెడ్డి, శ్రీనివాసులు, ఓబులేసు, పెద్దయ్య, శీలన్న, నరసింహులు, మాబువలి, తిలక్‌లతో పాటు 20 కుటుంబాలు చేరాయి. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా సందీప్‌రెడ్డి, సిద్ధి సత్యం, అమరసాని రవికుమార్ తదితరులు ఉన్నారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం

కొలిమిగుండ్ల రూరల్, ఏప్రిల్ 29: మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో టీడీపీ నాయకులు ఐవీ ఫక్కీరారెడ్డి, మూలే రామేశ్వరరెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనపై విసిగిపోయిన ప్రజలు టీడీపీ ప్రభుత్వ పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూడురు నాగేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ సీతారామయ్య, ఉలువల నరసింహుడు, తలారి చంద్రశేఖర్, అందెరాము, శివ, విజయగోపాల్, ఎమ్మార్పీస్ నాయకులు దస్తగిరి, బాషా, జనసేన నాయకులు పెద్దయ్య, ఐరన్ షాపు నాగేశ్వరరెడ్డి, ప్రసాద్, మద్దిలేటి పాల్గొన్నారు.

బనగానపల్లె: సంజామలలో ముస్లిం మైనార్టీ టీడీపీ నాయకులు అన్వర్‌సాహెబ్, హనీఫ్, పత్తిమాబాషా, అబెద్‌హుసేన్, సోలార్‌రఫీ, సయ్యద్ అహ్మద్‌లు టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశారు.

వైసీపీ మోసపు మాటలు నమ్మొద్దు

డోన్(రూరల్), ఏప్రిల్ 29: వైసీపీ నాయకులు చెప్పే మోసపు మాటలను నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గార్లపాటి మద్దిలేటి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందర్‌సింగ్ కాలనీ, రైల్వే క్వాటర్స్, ఎర్రగుంట్ల గ్రామా ల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ అధికారం లోకి రాకముందు వైఎస్ జగన్ అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు జనార్దన్ యాదవ్, వడ్డె రాజశేఖర్, శేఖర్ యాదవ్, సుబ్బు యాదవ్, గోపీనాథరావు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

బేతంచెర్ల, ఏప్రిల్ 29: టీడీపీ సీనియర్ నాయకుడు పోలూరు వెంకటేశ్వరరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కోట్ల రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, నాయకులు షేక్షావలి చౌదరి, భీమేశ్వర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి వెంకటేశ్వరరెడ్డి భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

డిగ్రీ కళాశాలకు ఎన్‌సీసీ సబ్ యూనిట్ మంజూరు

శిరివెళ్ల, ఏప్రిల్ 29: మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్‌సీసీ సబ్ యూనిట్ మంజూరైనట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి సోమవారం తెలి పారు. కళాశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకునేందుకు, సామాజిక, సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేందుకు ఎన్‌సీసీ యూనిట్ వేదిక అన్నారు.

సర్పంచ్ మృతి

చాగలమర్రి, ఏప్రిల్ 29: మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు, సర్పంచ్ లక్ష్మీ ఓబులమ్మ(60) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఆళ్లగడ్డ టీడీపీ మహిళా నాయకురాలు కిరణ్మయి గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. ఎంఎస్‌పీ మండల కన్వీనర్ సంజీవరాయుడు, సంతాపం ప్రకటించారు. టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, ఓబన్న, అంజి, వెంకటేష్, సుబ్బరాయుడు, ఓబులేసు ఉన్నారు.

మూడున్నర గంటల నిరీక్షణ

పనుల్లేవని అధికారి చెప్పడంతో వెనుదిరిగిన ఉపాధి కూలీలు

రుద్రవరం, ఏప్రిల్ 29: పని చూపుతామని అధికారి చెప్పారని సోమవారం పేరూరు గ్రామం నుంచి ఎర్రగుంట్ల వెళ్లే రస్తాకు సుమారు 50 మంది కూలీలు నడిచివెళ్లారు. ఉదయం 6 నుంచి 9.30 వరకు నిరీక్షించారు. అయితే అధికారి 9.30 గంటల తర్వాత వచ్చి పనులు లేవని చెప్పడంతో కూలీలు వెనుదిరిగారు. గంటల సేపు నిరీక్షించామని, పైగా పనులు లేవని చెప్పడంతో ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. తన గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారా? లేరా? అని ప్రశ్నించారు.

డోన్‌లో ప్రభంజనం



డోన్‌లో ప్రజాగళం సభకు తరలివచ్చిన జనం

చంద్రబాబు ప్రజాగళం సభ సక్సెస్

డోన్, ఏప్రిల్ 29: డోన్ పట్టణంలో నిర్వహించిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభ భారీగా విజయవంతమైంది. జనం ప్రభంజనంలా కదిలి వచ్చారు. ఉప్పొంగిన ఉత్సాహంతో పసుపు దండు కదం తొక్కింది. టీడీపీ కూటమి డోన్ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు కోట్లను గెలిపించాలని కోరుతూ డోన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు సభను విజయవంతం చేసేందుకు కోట్లతో పాటు మాజీ కోట్ల సుజాతమ్మ, కోట్ల రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. డోన్‌తో పాటు ప్యాపిలి, బేతంచెర్ల మండలాల నుంచి జనం భారీగా తరలి వచ్చారు. దీంతో డోన్ పట్టణంలోని రహదారులన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. వేల మంది జనం ప్రభంజనంలా కదిలి వచ్చి సత్తా చాటారు. జనమే జనం.. డోన్ సభ అదిరిందని చంద్రబాబు చెప్పడంతో సభలో హర్ష ధ్వానాలు హోరెత్తాయి. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి చంద్రబాబు కోసం వేచిఉన్నారు. పాత బస్టాండు ప్రాంతంలోని మిద్దెలు పైకర్ ప్రాంతమంతా జనంతో నిండిపోయింది. చంద్రబాబు సభ భారీ సక్సెస్ కావడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపింది.

అవినీతి మంత్రిని ఓడించండి: కోట్ల

డోన్ నియోజకవర్గంలో నీతికి, అవినీతికి మధ్య జరుగుతున్న పోరాటంలో మంత్రి బుగ్గనను ఓడించాలని టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం డోన్ పట్టణం లోని పాతబస్టాండులో టీడీపీ అధినేత చంద్రబాబు పాల్గొన్న బహిరంగ సభలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తాను రైతు బిడ్డగా మీ ముందుకు వచ్చానని, మంత్రి బుగ్గన జమిందారులా ప్రజలను బానిసలుగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి బుగ్గన చెప్పే అభివృద్ధంతా దోచుకోవడమేనని విమర్శించారు. సీఎం జగన్, మంత్రి బుగ్గన ఇద్దరు దొంగలేనని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి బుగ్గన తన నామినేష న్‌లో ఆస్తుల వివరాలను ఏమీ చూపకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారు లను బెదిరించి ఆమోదించుకోవడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల రాఘవేంద్రరెడ్డి, మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వై. నాగేశ్వరరావు యాదవ్, కోట్రికే ఫణిరాజ్, వలసల రామక్రిష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు, ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్, చిట్యాల మద్దయ్యగౌడు, భాస్కర్ నాయుడు, రేగటి అర్జున్ రెడ్డి, రేగటి రామ్మోహన్ రెడ్డి, ధర్మవరం చిన్న నాగిరెడ్డి, గౌతమ్ రెడ్డి, సుధీష్, రంజిత్ కిరణ్, ఎస్ఎండీ రఫీ, బీజేపీ నాయకులు వడ్డె మహారాజ్, జనసేన నాయ కులు ఆలా మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



చంద్రబాబు సభకు తరలివస్తున్న వాహనాలు

చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన నాయకులు

డోన్ పట్టణ సమీపంలోని మర్రి రమణ మైదానంలో హెలిప్యాడ్‌లో దిగిన టీడీపీ అధినేత చంద్రబాబుకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డితోపాటు కేఈ జయన్న, బైరెడ్డి శబరి, మల్లెల రాజశేఖర్, కోట్ల రాఘవేంద్రరెడ్డి, కోట్ల నివేదిత, ధర్మవరం సుబ్బారెడ్డి, వై.నాగేశ్వరరావు యాదవ్, కోట్రికే ఫణిరాజ్, సీఎం శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్ చంద్రబాబుకు పూలబొకేలు అందజేశారు.

ప్రజాగళం సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్యాపిలి: డోన్‌లో చంద్రబాబు నిర్వహించిన ప్రజాగళం సభకు సోమవారం ప్యాపిలి మండలం నుంచి తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలి వెళ్లారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు, టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 400 వాహనాల్లో తరలి వెళ్లారు. చిన్నపూదిళ్ల గ్రామం నుంచి తూర్పు లింగారెడ్డి ఆధ్వర్యంలో 50 వాహనాల్లో టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు.



సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, పక్కన కోట్ల, బైరెడ్డి శబరి



చంద్రబాబును చూసేందుకు మిద్దెలు ఎక్కిన అభిమానులు



కారులో నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

కోట్లను గెలిపించండి

- ధర్మవరం సుబ్బారెడ్డికి న్యాయం చేసే బాధ్యత నాదే
- చెరువులకు నీరు నింపి రైతులను ఆదుకుంటా
- టీడీపీ అధినేత చంద్రబాబు హామీ

డోన్, ఏప్రిల్ 29: డోన్ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని గెలిపించాలని టీడీపీ అధినేత చంద్రబాబు కోరారు. సోమవారం సాయంత్రం డోన్ పాతబస్టాండులో ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. డోన్ టీడీపీ ఇన్‌చార్జిగా బాధ్యతలు తీసుకున్న సమయంలో ధర్మవరం సుబ్బారెడ్డి ఎంతో కష్టపడి పని చేశారన్నారు. కొన్ని రాజకీయ సమీకరణలతో డోన్‌లో పెద్ద కుటుంబమైన కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని పోటీలో నిలబెట్టామని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన సుబ్బారెడ్డిని మరిచిపోలేనన్నారు. తనను నమ్ముకుని ఉన్న సుబ్బారెడ్డికి అన్ని రకాలుగా న్యాయం చేసే బాధ్యత తనదే అన్నారు. సుబ్బారెడ్డి అభిమానులంతా కోట్ల గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సుబ్బారెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కోట్లను ఎమ్మెల్యేగా గెలిపించడం ద్వారా పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడమే తన వాగ్దానమని ప్రకటించారు. ప్యాపిలి మండలంలోని జలదుర్గాన్ని మండల కేంద్రంగా మారుస్తామన్నారు. డోన్ నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా నీరు నింపి ఆదుకుంటామన్నారు. డోన్ నియోజకవర్గంలో హార్టికల్చర్ పంటల సాగుకు చేయూతనిస్తామని, అరటితోటల హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. రైతుల కోసం కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకుంటామన్నారు. డోన్ నియోజకవర్గంలో మైనింగ్ వ్యాపారులను ఆదుకునేందుకు రాయల్టీలు తగ్గిస్తామన్నారు. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో స్థానికులైన 600 మంది కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉన్నత విద్యావంతురాలు బైరెడ్డి శబరిని నంద్యాల ఎంపీగా గెలిపించాలని కోరారు.

బీసీ సమక్షంలో టీడీపీలోకి..


బనగానపల్లె, ఏప్రిల్ 29: బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీలోకి వైసీపీ శ్రేణులు భారీగా చేరుతున్నారు. సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు, అవుకు మండలం శివవరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి సోమవారం టీడీపీలో చేరాయి. బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో ఈ రెండు గ్రామాల వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. వీరికి బీసీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.

- బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో వెలసిన మౌలాలి కొండ దర్గా వద్ద టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ, బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి దర్గా వద్ద సోమవారం ఫతేహాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని బీసీ ఇందిరమ్మ ఆకాంక్షించారు.

ఆర్యవైశ్యులకు టీడీపీలోనే సముచిత స్థానం

అవుకు: ఆర్యవైశ్యులకు టీడీపీలోనే సముచిత స్థానం లభిస్తుందని బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం అవుకు పట్టణం లోని శ్రీవాసవీమాత ఆలయానికి చేరుకున్న బీసీకి ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసవీమాత ఆలయంలో ఆర్యవైశ్యులతో బీసీ సమావేశం నిర్వహించారు. బీసీ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ఆర్యవైశ్యులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మేడం ఆంజనే యులు, తల్లం నాగభూషణ, తాశెవల్లి నాగేంద్ర, మల్లెల సునీల్, మారం రమణ, బొగ్గరపు రామాంజనేయులు, పద్మనాభయ్య, బలరామయ్య పాల్గొన్నారు.

అవుకులో టీడీపీలోకి.. అవుకు పట్టణానికి ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన బనగాన పల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో వైసీపీకి చెందిన బత్తిన మద్దిలేటి గౌడ్ ఆధ్వర్యంలో మునిరంగస్వామి, సుబ్బయ్య, సూరి, రామాం జనేయులు, హుసేని పక్కీర, మద్దిలేటి, బాలు, అంజి తదితర 20 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి బీసీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మోట్లరా మిరెడ్డితో కలసి చెన్నకేశవస్వామి, పెద్దమ్మ ఆలయాల్లో బీసీ పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ కార్యాలయానికి చేరుకొని నాయకులు, కార్యకర్తలతో సమాలోచనలు చేశారు. టీడీపీ నాయకులు వెంకటరమణనాయక్, దంతెల రమణ, తిక్కన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

అన్నదాతలను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

కోవెలకుంట్ల: వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ అన్నారు. సోమవారం కోవెలకుంట్ల మండలం గుంజల పాడు గ్రామంలో టీడీపీ నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ పాల్గొని విస్తృత ప్రచారం చేశారు, గ్రామంలో ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలను చైతన్యవంతం చేశారు. ప్రజాగళంలో రైతులను ఉద్దేశించి బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ 5 ఏళ్లుగా పంటలు పండక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని బీసీ ఇందిరమ్మ పేర్కొన్నారు. గడిచిన 5 ఏళ్లుగా రైతులు కరువు కాటకాలతో అల్లాడారన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. సాగునీరు కూడా రైతులకు సక్రమంగా అందక రైతులు నానా కష్టాల పాలయ్యారన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరమ్మ, స్వర్ణమ్మ, లక్ష్మీదేవమ్మ, లక్ష్మి, పార్వతి, సుభద్ర, సవిత, గుంజలపాడు సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, గోవిందరెడ్డి, అమడాల మద్దిలేటి, సోదరదిన్నె సుబ్బారెడ్డి, బిజనవేముల హుసేనయ్య, గాలిపుల్లారెడ్డి, గాలి రామ్మోహన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, స్థానిక టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అవుకులో బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ వర్గీయులు, కోవెలకుంట్ల మండలం గుంజలపాడులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీసీ ఇందిరమ్మ

ఆకుమళ్ల వైసీపీలో వర్గపోరు

- ఓ వర్గంపై మరో వర్గం దాడి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రోడ్‌షోలో బాహాబాహీ
- రద్దయిన రోడ్‌షో

సంజామల, ఏప్రిల్ 29: మండలంలోని ఆకుమళ్లలో వైసీపీ వర్గపోరు ముదిరి పాకానపడింది. సోమవారం ఇది బట్టబయలైంది. ఒకప్పటి సంజామల ఎంపీపీ ఓబుళరెడ్డి ఉన్నంతకాలం ఒకే వర్గంగా ఉన్న వైసీపీ ఆయన మరణాంతరం రెండు వర్గాలుగా చీలిపోయింది. ఓబుళరెడ్డి మరణాంతరం ఆయన వారసుడిగా కిరణ్‌కుమార్‌రెడ్డి వైసీపీ పగ్గాలు చేపట్టారు. అప్పటి వరకు ఓబుళరెడ్డితో ఉంటున్న నాగేశ్వరరెడ్డి గ్రామంలో ఆధిపత్యం చెలాయించే వారు. ఈ క్రమంలో గౌరుగారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఏదైనా ముఖ్యకార్యక్రమాలు మినహాయించి ఇతర కార్యక్రమాలకు అందుబాటులో ఉండేవారు కాదు. ఆకుమళ్ల, ఆల్వకొండ, ముదిగేడు గ్రామాల్లో జడ్పీ చైర్మన్ పాపిరెడ్డితో కలసి ఎమ్మెల్యే రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. ఆకుమళ్లలో ఇరువర్గాలు విడివిడిగా బస్టాండ్‌లో జరిగే రోడ్‌షోకు హాజరయ్యారు. కిరణ్‌కుమార్‌రెడ్డి గ్రామంలో పట్టు ఉండడంతో అధిక సంఖ్యలో ప్రజలు ఆయన వెంట వచ్చారు. దారిలో నాగేశ్వరరెడ్డి వర్గీయులు కిరణ్‌కుమార్‌రెడ్డి వర్గీయులను అడ్డుకొని మోహన్‌రెడ్డి, కాకర్ల వెంకటసుబ్బా రెడ్డి, బోయరమేశ్‌లపై దాడి చేశారు. దుర్భాషలాడుతూ దుస్తులు చించేశారు. అనంతరం ఒకరిపై ఒకరు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. ఇంతలో ఎమ్మెల్యే గ్రామానికి చేరుకున్నారు. బస్టాండ్ సమీపంలో ఉన్న వెంకటేశ్వరరెడ్డి ఇంటికి వెళ్లి కిరణ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి రోడ్‌షో జరుపకుండానే వెళ్లిపోయారు. కోవెలకుంట్ల సీఐ జయచంద్ర, ఎస్ఐ రమేశ్‌రెడ్డి ఈ ఘటనపై కేసులు నమోదు చేయకపోవడం విశేషం.

యాగంటిలో పల్లకీ సేవ

బనగానపల్లె, ఏప్రిల్ 29: మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డితో పాటు భక్తులు, ఆలయ పూజారులు పల్లకీలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఊరేగించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

నంద్యాల, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎగువ అహోబిలంలో హుండీల ఆదాయాన్ని లెక్కించినట్లు మఠం అధికారులు సోమవారం తెలిపారు. ఎగువ అహోబిలం హుండీ ఆదాయం రూ. 77,521 07 నగదు వచ్చినట్లు మఠం అధికారులు చెప్పారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

చాగలమర్రి, ఏప్రిల్ 29: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఓటర్లకు తమ ఓటును వినియోగించుకునేందుకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ రమణమ్మ తెలిపారు. సోమవారం బీఎల్‌వోలకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు.

ఎన్నికల బరిలో 18 మంది

నంద్యాల, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ అసెంబ్లీ ఎన్నికల బరిలో 18 మంది నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ తేది సోమవారం ముగిసింది. అభ్యర్థుల్లో ఎనిమిది మంది స్వతంత్రులు, టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీ, నీతి నిజాయితీ, రెవెల్యూషనరీ సోషలిస్టు పార్టీ, జై భీమ్‌రావు భారత్ పార్టీ, అన్న వైఎస్సార్ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్‌పార్టీ, ప్రజా ఏక్తా పార్టీల నుంచి అభ్యర్థులు నిలిచారు. వీరందరికి ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. ఆళ్లగడ్డ అసెంబ్లీకి 21 మంది నామినేషన్లు వేయగా రెండు నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించగా ఒకరు తమ నామినేషన్‌ను ఉపసంహరించుకోగా 18 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

బనగానపల్లె: బనగానపల్లె నియోజకవర్గంలో మొత్తం 28 మంది బరిలో నిలిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు సోమవారం తెలిపారు.

'అక్రమాలు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకుంటా'



మాట్లాడుతున్న మాజీ మంత్రి అఖిలప్రియ

నంద్యాల, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): జగన్ అనుకూల పత్రికలో తనపై ఆరోపణలు చేశారని, మూడు రోజుల్లో అక్రమాలను నిరూపిస్తే ఎన్నికల బరి నుంచి తప్పుకుంటానని టీడీపీ అభ్యర్థి అఖిలప్రియ సవాల్ విసిరారు. ఆళ్లగడ్డలోని స్వగృహంలో సోమవారం ఆమె మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలను మూడు రోజుల్లో నిరూపించకపోతే వైసీపీ నాయకులు, విలేకరి ప్రజల్లోకి వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీరు-చెట్టు కింద రూ.130 కోట్లు అక్ర మాలు జరిగాయని రాశారని, దీనిపై వైసీపీ ప్రభుత్వమే మూడు నిజనిర్ధారణ కమిటీలను వేసి నిగ్గు తేల్చలేక పోయిందని అన్నారు. ప్రధానంగా పుట్లాలమ్మ క్షేత్రం మాజీ చైర్మన్ అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన ప్రసుత్తం వైసీపీలో ఉన్నారని తెలిపారు. తాను మోసం చేసినట్లు ఓ ముస్లిం నాయకుడు ఫిర్యాదు చేసి ఉంటే తనపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. తన వ్యక్తిగతంగా కేసు ఉండొచ్చేమో గానీ, ప్రజలను ఎప్పుడూ మోసం చేయలేదని అన్నారు. ప్రభాకరరెడ్డి అల్లుడి మీద కేసులు ఎందుకు నమోదయాయ్యో చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబం గురించి రాశారని, అయితే గంగుల కుటుంబంలో అందరూ కలిసే ఉన్నారా? ప్రశ్నించారు. కోటకందుకూరు మాజీ సర్పంచ్ రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాలా విచారణ చేసి, నిజాలు నిగ్గు తేల్చలేక బిల్లులు ఇవ్వకపోవడంతో కోర్టులో వేసి బిల్లులు రాబట్టుకున్నామన్నారు.

రుద్రవరం: రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై సీఎం బొమ్మ ఎందుకు? అప్పులు తెచ్చుకునేందుకా? అని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. మందలూరులో ప్రజాగళం యాత్ర చేపట్టారు. ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పత్రాలు ఒరిజినల్ ఇవ్వకుండా జిరాక్స్‌లు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. జనసేన ఆళ్లగడ్డ ఇన్‌చార్జి రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలన్నారు. రామశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న అఖిలప్రియ

శిరివెళ్ల: రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మండలంలోని వనికెందిన్నె, గోవిందపల్లె గ్రామాల్లో సోమవారం రోడ్‌షో నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి, మురళి, రాముడు, సుబ్బరాయుడు, సుబ్బారావు పాల్గొన్నారు.